ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

అంబేద్కర్‌నగర్‌లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్,కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌లు

మెహిదీపట్నం, అక్టోబర్ 4 : ప్రజలు వర్షాన్ని ఒడిసి పట్టడానికి ఇంకుడు గంతల నిర్మాణానికి కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం నానల్‌నగర్ డివిజన్‌లోని హకీంపేట్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో, సాలార్జంగ్ కాలనీలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ,జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు,కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్,జీఎం సుబ్రహ్మణ్యం,డీజీఎం లక్ష్మీనర్సింహలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్, తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 4: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమాదేవి అన్నారు. డివిజన్‌లోని బాలప్పవాడ తదితర బస్తీలలో శుక్రవారం పాదయాత్ర నిర్వహించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు సమస్యను తీర్చేందుకు, అదేవిధంగా కనీస సదుపాయాలను కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్ యాదవ్, క్షీర్‌సాగర్,అరవింద్,ఆర్.సంతోశ్, భీంరాజ్, మల్లికార్జున్, సూలం రవియాదవ్ పాల్గొన్నారు.

నేడు రహీంపురాలో..

మాతా విశాల్ జాగరణ్

అబిడ్స్, అక్టోబర్ 4: ధూల్‌పేట్ నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రహీంపురా అంబేడ్కర్ ప్లే గ్రౌండ్స్‌లో మాతా రాణికా విశాల్ జాగరణ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు సమితి చైర్మన్ ఎం శ్రీధర్ బాబు, వైస్ చైర్మన్ కె సత్యనారాయణ్, అధ్యక్షులు టి జితేందర్ సింగ్, ప్రధాన కార్యదర్శి పి కృష్ణ, కోశాధికారి నిమేష్ సింగ్‌లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీగాయత్రిదేవిగా మహంకాళి అమ్మవారు

గాయత్రి దేవిగా బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారు

శ్రీ మహాలక్ష్మిదేవిగా..

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను సన్మానిస్తున్న దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు, చిత్రంలో కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్

అంబర్‌పేట, అక్టోబర్ 4: దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు అంబర్‌పేట నియోజకవర్గంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అంబర్‌పేట మహంకాళి అమ్మవారిని శుక్రవారం శ్రీగాయత్రీదేవిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అంబర్‌పేట వాకర్స్ అసోసియేషన్ వారిచే అన్నదాన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌లు మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించారు. బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డిలు లక్ష కుంకుమార్చనలో పాల్గొన్నారు. అలాగే బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారు కూడా గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మైసమ్మ దేవస్థాన సేవా సమితి చైర్మన్ కోట్ల శివకుమార్ భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు గావించారు.

లంగర్‌హౌస్ గుండు పోచమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్ గుండు పోచమ్మ ఆలయంలో శుక్రవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గాయత్రి దేవి రూపంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఏర్పాటు చేయగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. – మెహిదీపట్నం

72 అడుగుల మహాశక్తి

72 అడుగుల ఎకోఫ్రెండ్లీ అమ్మవారు శ్రీ మహాశక్తి దుర్గా మాతగా పూజలందుకుంటున్నది. శ్రీ నవదుర్గా నవరాత్రి ఉత్సవ సమితి చైర్మన్,తెలంగాణ గంగపుత్ర ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ చైర్మన్ గులాబ్ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ యేడాది 25 వసంతాల సందర్భంగా అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.శుక్రవారం కూచిపూడి నృత్యాలతో అలరించారు.అతిపెద్ద అమ్మవారిని చూసేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. –సుల్తాన్‌బజార్

బతుకమ్మ సంబురాలు- కవయిత్రుల సమ్మేళనం

జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ కవి సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న ఆలేఖ్య పుంజాల తదితరులు

రవీంద్రభారతి,అక్టోబర్ 4: తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రపంచమంతా బతుకమ్మ పండుగ ఆటపాటలతో విశ్వవ్యాప్తమైంది. మన బతుకమ్మ పండుగను తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా నిర్వహించిన కవయిత్రుల సమ్మేళనం శుక్రవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రూపొందించిన సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సంగీత నాటక అకాడమీ చైర్మన్ ఆలేఖ్య పుంజాల హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ, కయిత్రుల సమ్మేళనం ప్రారంభించారు.ఆలేఖ్య పుంజాల,డాక్టర్ నామోజు బాలాచారి మాట్లాడుతూ.. ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ వల్ల ఆటపాటలతో ప్రసాదాలు పంచుకొని తినడం వల్ల మహిళల మధ్య చక్కటి స్నేహభావం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.అనంతరం 50 మంది కవయిత్రులతో బతుకమ్మపై కవి సమ్మేళనం జరిగింది.ఈ కవి సమ్మేళనంలో రాష్ట్రపతి అవార్డు గ్రహిత డాక్టర్ సన్నపురాజు విజయశ్రీ,నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ తిరునగరి దేవకీదేవి, డాక్టర్ బండారు సుజాత శేఖర్, డాక్టర్ సంధ్యా విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకు అనుగుణంగా

డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

గోల్నాక తిరుమలనగర్‌లో కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్‌తో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, అక్టోబర్ 4 : అంబర్‌పేట నియోజవకవర్గ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పైప్ లైన్లు శిథిలావస్థకు చేరి స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు మోక్షం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి భవిష్యత్ తరాలకు అనుగుణంగా పైప్‌లైన్ల ప్రక్షాళన చేపడుతున్నామని తెలిపారు. శుక్రవారం గోల్నాక డివిజన్ తిరుమలనగర్‌లో దాదాపు రూ.7ల క్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైప్‌లైన్ల పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గం మౌలిక వసతుల కల్పనలో భాగంగా పలు అభివృద్ధి పనులను వేగవంతం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం: లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో క్రీడాపోటీలను ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు బోగి బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం లంగర్‌హౌస్ ప్రశాంత్‌నగర్ మున్సిపల్ గ్రౌండ్‌లో క్రీడాపోటీలను దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు బోగి బాల్‌రాజ్,ప్రధాన కార్యదర్శి గౌతం అనిల్,కోశాధికారి పి,శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. –మెహిదీపట్నం

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

బుల్కాపూర్ నాలా ప్రాంతంలో సమస్యలు తెలుసుకుంటున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ తదితరులు

మెహిదీపట్నం, అక్టోబర్ 4: ప్రజలకు మౌలిక సదుపాయాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడానికి జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఉదయం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి,సర్కిల్ –12 డిప్యూటీ కమిషనర్ నాగేశ్వర్‌రావులతో కలిసి ఎమ్మెల్యే ఆసిఫ్‌నగర్,మల్లేపల్లి డివిజన్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా నాలాల అభివృద్ధి,విస్తరణ,పూడికతీత పనులు,డ్రైనేజీ,సీవరేజీ లైన్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు.నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

రామాయణ్ మేళా ఉత్సవాలు ప్రారంభం

రామాయణ్ మేళా ఉత్సవాలను చీఫ్ కన్వీనర్ గోవిందరాఠితో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రముఖ సంఘ సేవకులు జస్వత్ భాయ్ పటేల్, బ్రిజ్ గోపాల్ ఆసావాలు

అబిడ్స్, అక్టోబర్ 4: రాజస్థాని ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రామాయణ్ మేళా ఉత్సవాలు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. మేళా చీఫ్ కన్వీనర్ గోవిందరాఠి ఆధ్వర్యంలో ఉత్సవాలను ప్రముఖ సంఘ సేవకులు జస్వత్ భాయి పటేల్, బ్రిజ్ గోపాల్ ఆసావాలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవింద్ రాఠి మాట్లాడుతూ .. ఈ నెల 6 నుంచి దాండియా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిదారిలాల్ డాగా, మనోజ్ జైస్వాల్, కె నిరంజన్, బి సురేందర్ రెడ్డి, సుమిత్ రాఠి, హనుమంతరావు, అశ్విన్ మార్గం, వినయ్ కుమార్, రమేష్ కుమార్, భగవంత్‌రావు, సురేఖ, కమలా రాఠి, శ్యాం నవందర్, మనోజ్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

తనూషను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ చిరంజీవి,ప్రసాద్‌రావు, లక్ష్మయ్య

కాచిగూడ,అక్టోబర్ 4: విద్యార్థుల ప్రతిభను నిరూపించాడానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవి అన్నారు. ఇటీవల లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన హైదరాబాద్ జిల్లా అండర్–19 జూనియర్ కాలేజ్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో 37 కేజీల విభాగంలో కాచిగూడ కళాశాలకు చెందిన తనూష బంగారు పతకాన్ని గెలుచుకుంది.అదే విధంగా నల్గొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఆమె ఎంపికైంది. ఈ సందర్భంగా శుక్రవారం కాచిగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్ చిరంజీవి ఆమెను అభినందించాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, వి.ప్రసాద్ రావు,రజని,పాల్గొన్నారు.

మూసీ బాధితులకు అండగా నిలుస్తాం

గోషామహల్ బీఆర్ఎస్ నాయకులు అశీష్‌కుమార్ యాదవ్

మూసీ ఒడ్డున ఉన్న దేవీనగర్ ప్రాంతంలో పర్యటించి స్థానికులతో మాట్లాడుతున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అశీష్‌కుమార్ యాదవ్

అబిడ్స్, అక్టోబర్ 4: మూసీ సుందరీకరణ పేరుతో పేద ప్రజల ఇండ్లను బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే స్థానిక ప్రజలకు అండగా నిలుస్తామని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అశీష్‌కుమార్ యాదవ్ ప్రజలకు హామీనిచ్చారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని మూసీ ఒడ్డున ఉన్న దేవీనగర్, ఉప్పలమ్మ ఆలయ ప్రాంతంలో ఆయన పర్యటించి స్థానికులతో ముచ్చటించారు. అనంతరం అశీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు ప్రజల నివాసాలను ఖాళీ చేయించడంతో పాటు ఖాళీ చేయని వారి ఇండ్లను బుల్డోజర్ సహాయంతో కూల్చి వేస్తామని హెచ్చరించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైన ఈ నివాసాలలో నివసిస్తున్న పేదల నివాసాలు కూల్చాలంటే మొదటి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బస్ టెర్మినల్‌లో వృద్ధుడు మృతి

కాచిగూడ: అనారోగ్యంతో బస్ టెర్మినల్‌లో వృద్ధుడు మృతి చెందాడు.కాచిగూడ ఎస్సై జి.సురేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వృద్ధుడు(70)శుక్రవారం కాచిగూడ బస్ టెర్మినల్ పిల్లర్ నెంబర్–75 సమీపంలో అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. వివరాల కోసం 87126 60546లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

వాహనదారులకు జైలు శిక్ష

కాచిగూడ,అక్టోబర్ 4: మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు కోర్టు జైలు శిక్ష విధించింది. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల కాచిగూడ,బర్కత్‌పుర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం నాంపల్లి 7వ జేఎఫ్ఎంసీ కోర్టులో హాజరుపరుచగా ముగ్గురు వ్యక్తులకు 2 రోజులు, ఆరుగురికి 4 రోజులు జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తాగుడుకు బానిసై తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు.

తప్పిపోయిన చిన్నారులు తల్లిదండ్రులకు అప్పగింత

మెహిదీపట్నం, అక్టోబర్ 4 : ఆడుకుంటూ తప్పిపోయిన ముగ్గురు చిన్నారులను లంగర్‌హౌస్ పోలీసులు గంటలో వెతికి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ రఘు తెలిపిన వివరాల ప్రకారం...లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీ,మెహిదీకాలనీలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మూడు సంవత్సరాల షేక్ జియాన్,షేక్ జోహాన్,4 సంవత్సరాల షేక్ ఆయాన్‌లు ఆడుకుంటూ తప్పిపోయారు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే లంగర్‌హౌస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఇన్‌స్పెక్టర్ కె. రఘుకుమార్ ఉన్నతాధికారుల ఆదేశాలతో సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా చిన్నారుల ఆచూకీని గుర్తించి వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం కుటుంబసభ్యులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారికి అప్పగించారు.చాకచక్యంగా వ్యవహరించి చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగించిన లంగర్‌హౌస్ పోలీసులను దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్,గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్‌లు అభినందించారు.

మేరు కులస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి

అబిడ్స్:నామినేటెడ్ పదవుల పంపిణీలో మేరు కులస్తులకు ప్రాధాన్యత కల్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసు కెళ్లాలని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని రాష్ట్ర మేరు సంఘం నాయకులు కోరారు. శుక్రవారం ఆయనను పొల్కం శ్రీనివాస్, ఆది మూలం శంకర్, వెన్ను శివకుమార్, పల్లాల నవీన్ కుమార్‌లు కలిసి మేరు కులస్తులకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు.

ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలి

కార్వాన్ ఎమ్మెల్యే,గోల్కొండ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్‌ను సన్మానిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు తదితరులు

మెహిదీపట్నం, అక్టోబర్ 4 : ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించి మంచి పేరును సంపాదించడానికి గోల్కొండ ఏరియా ఆస్పత్రి డాక్టర్లు,సిబ్బంది కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నా రు. గోల్కొండ ఏరియా ఆస్పత్రికి కాయకల్ప అవార్డు వచ్చిన సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు.

7న పాఖాల అలయ్ బలయ్

గోడపత్రికను విడుదల చేస్తున్న నిర్వాహకులు విద్యాకుమార్, రవికుమార్

రవీంద్రభారతి,అక్టోబర్ 4: జనగామ జిల్లా కొడకండ్ల మండలం పాకాల గ్రామస్తులు, ఉద్యోగులు,గ్రేటర్ పరిధిలో ఉన్న విద్యార్థులు, వ్యాపార వేత్తలతో కలిసి ఈ నెల 7న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 10 గంటలకు పాఖాల అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ వి. విద్యాకుమార్, సోమయ్య జిలకర, రవికుమార్ ,సుధాకర్, ప్రకాష్, బుర్కా చంద్రమౌళి తెలిపారు.శుక్రవారం బషీర్‌బాగ్‌లో అలయ్,బలయ్‌కి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల గ్రామస్తులు గ్రేటర్ పరిధిలోని విద్య,ఉద్యోగం ,వ్యాపారం చేస్తున్న పాకాల గ్రామస్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు.

బతుకమ్మ సంబురాలు: బర్కత్‌పురలోని శ్యామలాదేవి జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు ప్రిన్సిపాల్ హేమమాలిని, సిబ్బంది,విద్యార్థులు ఉత్సాహంగా ఆడారు. తంగేడు పూలతో తయారు చేసిన బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.సమత,హరిప్రియ,రమ్యశ్రీ,అనురాధ,శ్రీదేవి పాల్గొన్నారు.

మత్స్యకారులలో ఆనందం

మెట్టు సాయికుమార్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్

అబిడ్స్, అక్టోబర్ 4: సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడో తేదీ నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. మొదటి విడతగా కరీంనగర్, వరంగల్, జోగులాంబ, గద్వాల జిల్లాలలో పంపిణీ జరుగుతుందని కరీంనగర్ ఎల్ఎండీ మిడ్‌మానేరు డ్యామ్ వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఉచిత చేప పిల్లల పంపిణీని చేపట్టడం జరిగిందన్నారు. శుక్రవారం ములుగు, భూపాలపల్లిలలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్‌లు, అధికారులతో కలిసి చెరువులలో ఉచిత చేపలను వేయడం జరిగిందన్నారు. ఈ నెల ఏడో తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉచిత చేప పిల్లల పంపిణీని చేపడుతామన్నారు.

తెలంగాణ వైద్య మండలి భవనం ప్రారంభం

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర హెల్త్ సెక్రటరీ క్రిస్టీనా జెడ్ చోంగ్తు,కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మహేషకుమార్,వైస్ చైర్మన్ డాక్టర్ జి శ్రీనివాస్, రిజిస్ట్రార్ లాలయ్యలు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 4: ప్రజా ఆరోగ్య పరిరక్షణతో పాటు క్వాలిఫైడ్ డాక్టర్ల అభ్యున్నతికి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కృషి చేయడం అభినందనీయమని రాష్ట్ర హెల్త్ సెక్రటరీ క్రిస్టీనా జెడ్ చోంగ్తు పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం కోఠిలోని డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ భవనాన్ని ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్,కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మహేష్‌కుమార్,వైస్ చైర్మన్ డాక్టర్ జి శ్రీనివాస్,కౌన్సిల్ రిజిస్ట్రార్ లాలయ్యలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ వైద్య మండలి భవనాన్ని వైద్యుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా అధునాతన సౌకర్యాలతో నిర్మించి దేశంలోనే ఇతర వైద్య మండలికి ఆదర్శంగా నిలిచారన్నారు. మండలి భవన నిర్మాణానికి,వైద్య మండలి పునర్‌నిర్మాణం,ప్రజారోగ్య పరిరక్షణకు,క్వా లిఫైడ్ డాక్టర్‌ల అభ్యున్నతికి కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్ చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు.

తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంలోని కెమిస్ట్రీ విభాగానికి చెందిన మెరిట్ విద్యార్థినికి గోల్డ్ మెడల్‌ను ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎల్ నలంద శారద,సీహెచ్ వరప్రసాదంలు శుక్రవారం టీఎంవీ వీసీ ప్రొఫెసర్ ఎం విజ్జులత,స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మలకు అందజేశారు.ఈ నెల 10న వర్సిటీలో నిర్వహించే కాన్వకేషన్‌లో ఈ గోల్డ్ మెడల్‌ను మొదటి సారి అందించనున్నట్లు ఆమె వివరించారు. –సుల్తాన్‌బజార్,అక్టోబర్ 4

నియామకం: తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కె శ్రీనివాస్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న టీజీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్‌రావు

తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా సాహితీవేత్తలు కృషి చేయాలని ప్రముఖ కవి, సినీ నటులు తనికెళ్ళ భరణి ఆకాంక్షించారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలుగు ప్రజలలో భాషాభిమానం తక్కువేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యంలోని విభిన్న ప్రక్రియలలో కృషి చేసిన ఎనిమిదిమంది సాహితీవేత్తలకు తెలంగాణ సారస్వత పరిషత్తులోని ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం సాహిత్య పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ వసుంధరారెడ్డి, ఆచార్య సుమతీ నరేంద్ర, డాక్టర పి.లక్ష్మీరెడ్డి, పరిషత్తు